**1969 దీపావళి కథల పోటీలో మూడవ బహుమతి రు. 550 పొందిన కథ**

# కీలుబొమ్మలు

రంగధామ్




ప్లాటుఫారమంతా తిరిగి తిరిగి చివరికి ఒక సిమెంటు బల్లమీద కూలబడ్డాను. రైలు రావడానికి ఇంకా ఒక గంటకుపైగా వ్యవధి వుందని తెలిసింది.

రైలు రానంతసేపూ రైలు ఎప్పుడొస్తుందా అని ఆరటపడడం మనిషి స్వభావానికి ఒక నిదర్శనం.

మన జీవిత సమస్యల సారాంశమంతా ఆ రైలు రావడంమీదే ఆధారపడి వున్నట్లు కొట్టుకుపోతాం. జీవితంలో ప్రతి జరుగబోయే పని గురించి అలాగే ఆతృత ననుభవిస్తాం.

కాని తీరా అది జరిగాక మనకు కొత్తగా ఒరిగినదేముంటుంది? రైలువచ్చాక మనం థర్డుక్లాసు ప్రయాణీకులమని మరోసారి స్పష్టమైనట్లు, మన యథార్థ స్థితిని గుర్తుకు తెస్తుంది.

రెండు నెలల క్రితం సోమనాథం కలెక్టరుగా వస్తున్నాడని తెలిసినప్పుడు ఎంత సంబరపడిపోయాను! అదంతా తల్చుకుంటే నా మనసు అదోకలాగయి పోతుంది. ఆ చీకటి ఆవరించిన ప్లాటుఫారం బల్లమీద కూర్చుని, రైలుకోసం ఎదురుచూస్తూ గత రెండు నెలలుగా నాలో చెలరేగిన భావాలు నెమరువేసుకోసాగాను.

నా చిన్ననాటి స్నేహితుడూ, పైగా మా యింట్లోవుండి వారాలు చేసుకుని చదువుకున్నవాడూ, నాకు పై అధికారిగా వస్తున్నాడంటే నాకు ఎంత గర్వంగా వుంది! తాసిల్దారునీ, హెడ్ఎకౌంటెంటునీ, మనసులోనే ఉద్దేశించి, 'ఇహ చూసుకోండి మీ పని; మునపటిలా రోజూ నన్ను చీవాట్లు పెట్టగలరేమో చూద్దాం. కలక్టరు నా వాడు. మీరే నా చుట్టూ 'రికమెండేషన్' కోసం తిరుగుతారు' అనుకున్నాను. నన్ను విమర్శించి, వెటకారం చేసి రోజూ అవమానించే కొందరు తోటి గుమాస్తాలకు ఈ సంగతి తెలియాలి. అప్పుడు వాళ్ల ఆట కట్టుతుంది.

నిజం చెప్పాలంటే, ఒక కొత్త ఆటవస్తువు కొనుక్కున్న కుర్రాడు తన తోటి పిల్లలముందు దానిని ఎంతగొప్పగా ప్రదర్శించి, ఘనతనూ, ప్రత్యేకతనూ పొందాలని ఎలా తహతహ పడిపోతాడో, అందరి ముందూ అలా గొప్పతనం సంపాదించాలనుకున్నాను.

అసలు ఈ సంగతి తెలిసిన దగ్గర్నుంచి నా జాతకమే మారిందనుకున్నాను. ఈ పదేళ్ల సర్వీసులోనూ, ఎన్ని కష్టాలూ, అవమానాలూ ఎదుర్కొన్నాను! అందరికీ నన్ను చూస్తే లోకువే! నేనూ వాళ్లలాగ నా క్రిందవాళ్లమీద ధాం ధూం లాడుతూ పై వాళ్లని వంకర దండాలతో పలకరిస్తూ, నా గురించి నేను వున్నవీ లేనివీ డబులు చెప్పుకుంటూ, పనిచేసేది గోరంతైతే కొండంత ఆర్భాటం చేస్తూవుంటే సమర్థుడి క్రింద చెలామణీ అయ్యేవాణ్ణేమో. కాని తలవంచుకుని, నాపని నేను చేసుకుంటూ, ఎవరైనా పలకరిస్తే మర్యాదగా సమాధానమిస్తూ, ఆఫీసరు ఎన్ని మాటలన్నా, నా తప్పుకూ ఇంకొకళ్ల తప్పుకూ కూడా నన్నే తిట్టినా, తలవంచుకుని మౌనంగా వూరుకుంటూంటే నన్ను వట్టి అసమర్థుడిగా జమకట్టారు. అధికారుల తిట్లకూ, ఇంట్లోనూ బయటా అందరూ అనే నిష్ఠూరపు మాటలకూ ఏం జవాబు చెప్పాలో చాతకాక నోరుమూసుకు బ్రతుకుతున్నాను.

ఒకసారి ఆఫీసరుగారు నన్ను అన్నమాటలు విని ప్యూను గంగయ్య నాతో 'అలా ఊరుకుంటూ వచ్చేస్తారేమిటి సార్? గట్టిగా జవాబివ్వక, ఒకసారి గట్టిగా జవాబివ్వండి, రెండోసారి మీ జోలికిరాడు' అన్నాడు.

ఆరోజు ఆఫీసరుగారు గంగయ్యని పిల్చి 'ఏయ్! ఈ టేబిలు క్లీనుగా వుంచాలని తెలియదూ?' అని కేకలేసారు. దానికి గంగయ్య 'ఏయ్ అంటా రేమిటిసార్! మేమూ మీలాటి మనుషులమే మాకు మానాభిమానాలున్నాయి ప్యూను ఉద్యోగానికి వచ్చామని అంత నిరసన పనికిరాదండీ. ఇలాంటి ఆఫీసర్ల నెంతమందినో చూసాను. ఏయ్గీయ్ అంటే పడేది లేదు' అన్నాడు. అతనలా ఎదురు తిరిగేసరికి ఆఫీసరుగారికే ఆశ్చర్యం కలిగింది. తను అన్నమాటలలోని తప్పు పట్టుకుని డబాయించేసరికి ఆయన నిరుత్తరుడయ్యాడు. కానీ ఎలాగైనా తనది పై చెయ్యి అనిపించుకోవాలని 'అంతవరకూ వచ్చిందీ?' అన్నారు కోపంతో.

దానికి గంగయ్య, 'మీ రనవసరంగా మాటలంటే పడాల్సిన కర్మ మాకేమొచ్చిందండీ సరిగ్గా చెప్పి పని చేయించుకోండి' అన్నాడు. ఆఫీసరుగారు మనసులో కుతకుత ఉడికిపోయినా, పైకి ఏమీ అనలేక వూరుకున్నాడు. అప్పటినుండీ ఆయన గంగయ్యకు మర్యాదగా పని చెప్పి చేయించుకోసాగాడు.

నేను అలా ప్రవర్తించలేను. అసలు ఎలాగ, ఎదురుజవాబు చెప్పడంతో అవతలివాడి మాటల్లోని తప్పును పట్టుకుని దులిపేసి, వాడిని నోరెత్తకుండా చెయ్యాలో నాకు స్ఫురించదు. ఎవరైనా నన్ను కేకలేస్తే, ముందర నాకు గొంతుక పెగల్దు; బుర్ర హఠాత్తుగా పని చెయ్యడం మానేస్తుంది; ఏం చెయ్యాలో, ఏమనాలో తెలియదు; వాళ్లన్నమాటలన్నీ నిజాల్లా కనిపిస్తాయి. నిజంగా నేనొక ఘోరమైన అపరాధం చేసినట్లు భావిస్తాను. అవతలి వ్యక్తితో 'బాబ్బాబూ! పొరపాటయిపోయింది. ఇంకెప్పుడూ ఇలా చెయ్యను' అనాలనిపిస్తుంది. కాని నోట్లో తడి ఆరిపోయి ఆమాటలుకూడా బయటికి రావు. అలాటిస్థితిలో ఏం జవాబివ్వగలను! అందుకే ఎవరేమన్నా మౌనంగా భరించడం అలవాటయి పోయింది.

అసలు ఎదురు జవాబిచ్చే ప్రయత్నాని నా మనసు తోడ్పడదు. ఈ లోపం ఎక్కడుందో నాకు తెలుసు. దానిగురించే రోజూ నేను బాధపడుతూ వుంటాను. ఆ ఆలోచనే అహరహం నన్ను దహించివేస్తుంది.

తల్లిదండ్రులకు పిల్లలమీద ప్రేమ వుండడం సహజం. అందులోనూ ఒక్కగాని ఒక్కకొడుకైతే మరీ గారాబంగా పెంచడం లోకసహజం; కాని ఆ గారాబమే మొతాదు ఎక్కువై కాబోలు, నన్ను వట్టి చాతకాని వాడిక్రింద తయారుచేసింది.

ఇప్పటికి ముప్ఫై అయిదేళ్ల వయసు దాటినా బజారునుంచి సరుకులు సరిగా బేరంచేసి తేవడం నాచాతకాదు. నేను బజారుచేసిననాడు, ఇంటికి రాగానే మా శ్రీమతిచేత నానామాటలూ పడవలసి వచ్చేది. ధర ఎక్కువ పెట్టాననో, సరుకులు మంచివి తేలేదనో సాధిస్తుంది. కొందరు బలేగా బజారు చేస్తారు. కొట్టువాడు మనల్ని చూడగానే 'రండి రండి మీకు ప్రత్యేకంగా తాజాకూరలు చవకగా ఇస్తాను' అంటాడు. అలా అనగానే నేను నిజమనుకుని తిన్నగా వాడిదగ్గరకువెళ్లి,

వాడు చెప్పిన ధరకూ ఇచ్చిన కూరలు కొనుక్కుని చక్కావస్తాను.

వాడు అంత నమ్మకంగా మనమీద అభిమానం చూపించి పిలుస్తూంటే, అందులో మోసంవుందని ఎలాగనుకుంటాం! కాని ఒకసారి నా తోటిగుమస్తా భూతలింగం అలాంటి మాటలకే కరుకుగా జవాబివ్వడం చూసాను. అతను కొట్టువాడితో, 'తెలుస్తోందిలే ఆ కూరలమొహం చూస్తూంటేనే, అవి మూడురోజుల నాటివనీ, పుచ్చువనీ కనిపిస్తూనే వుంది. అలాటివి మాకంటగట్టితేనే మీరు బాగుపడతారయ్యా.' అని విషాకరమాడి, కొట్టువాణ్ణి నోరెత్తనియ్యకుండా చేశాడు.

కొట్టువాడు పెద్దమనిషి కాబోలు; అతని మనస్సు నొప్పించకూడదు అనుకునే తత్వంగల నాకు భూతలింగం అన్నమాటలు ఆశ్చర్యం కల్పించినా అందులో నిజం లేకపోలేదు అనిపించింది. తరువాత భూతలింగం నాతో, 'మీరు వాళ్ళమాటలు నమ్మకండి. వాళ్ళు పక్కా దొంగలు. మనకి టోపీవేసి, మోసంచేసి దోచుకోకపోతే అంతంత లాభాలెలా గడిస్తారు? వాళ్ళమేడలూ, ఇళ్ళూ, షోకులూ చూశారా? అవన్నీ మనడబ్బుతో వచ్చినవే.' అన్నాడు. నేను అలా ఆలోచించలేదు. నాకు ప్రపంచజ్ఞానం లేదనుకుంటాను.

అలా ప్రపంచజ్ఞానం లేకుండా నన్ను

# కీలుబొమ్మలు

పెంచిన మావాళ్ళమీద నాకు అప్పుడు కోపం వచ్చేసింది. నన్ను నలుగురిలోనూ సరిగ్గా తిరగనివ్వలేదు; ఢక్కా మొక్కీలు తిననివ్వలేదు; నా అంతట నేను స్వతంత్రంగా ఆలోచించుకునే అవకాశం ఇవ్వలేదు. నాకు బాగా గుర్తుంది. నాకు పెళ్ళయ్యేదాకా రోజూ మా అమ్మే నాకు తలదువ్వేది. నేను ఏ బట్టలు తొడుక్కోవాలో ఆవిడే నిర్ణయించేది. నన్నొక బొమ్మలా చూచుకుని, అన్నిసంరక్షణలూ నాకు తనే చేసేది. నిజానికి ఆవిడ ఋణం జన్మ జన్మలకు తీర్చుకోలేదు.

కాని దాని ఫలితం ఏమిటి?


నేను బ్రతుకుతెరువుకోసం పాటుపడడం ప్రారంభించేసరికి, నాకు ప్రపంచం అంటే ఏమిటో తెలియదని స్పష్టపడింది. ఒకవేళ అప్పుడు తెలుసుకుని సరిదిద్దుకుందామన్నా అప్పటికే నాలో ఎన్నో పనికిమాలిన గుణాలు పేరుకుపోవడంవలన, అదికూడా అంత సులభం కాదనిపిస్తుంది. జీవనసంగ్రామంలో బలమున్నవాడిదే పైచెయ్యి; బలహీనుడు పైకి లేవలేడు. చిన్నప్పటి నుంచీ నేను ఏదికావాలంటే అది తెచ్చిపెట్టడం. ఎక్కడ ఏమైపోతానో అని నాతోటి కుర్రవాళ్ళతో కూడా ఆడుకోనియ్యకుండా బడి నుంచి తిన్నగా ఇంటికి రావాలని ఆదేశించటం; మంచిబుద్ధులూ మంచి మంచి అలవాట్లూ అవాలని నాలో కరుకుదనాన్ని బొత్తిగా మొలకెత్తనియ్యకుండా మావాళ్ళు వుంచడంతో, ఆఖరికి ఆఫీసులో ప్యూనుతో కూడా గట్టిగా మాట్లాడలేను, నేను.

కొందరుతోటి వుద్యోగులు నాకు పన్లు చెప్పేవారు. 'ఇదిగో ఈ కాగితం కొంచెం రాసిపెట్టు. నేను అలావెళ్ళి కొంచెం మావాళ్ళతో మాట్లాడివస్తాను.' అని నాకు వాళ్ళపన్లు అంటగట్టేవారు. నేను చెయ్యనని చెప్పడం చాతకాక సరేనని తలూపేవాణ్ణి. దానివలన నేను చెయ్యవలసిన పన్లు దెబ్బతిని, పైఅధికార్లచేత మాట పడవలసి వచ్చేది. పైఅధికార్లను మంచిచేసుకోవడం కొందరికి పుట్టుకతో అబ్బిన విద్య. అది నాకు చాతకాలేదు. నేనెప్పుడూ నా పని ద్వారానే, పైఅధికార్లను మెప్పించాలని తాపత్రయ పడేవాణ్ణి, కాని అధికారికి కావలసింది ఆఫీసు పని కాదు. స్వంతపని, ఆయన పిల్లలకు ట్యూషన్ చెప్పడం, ఆయన ఇంటికి బజారు సరుకులు తెచ్చిపెట్టడంలాంటి పనులు చేసిపెట్టే వాళ్ళే ఆయన దృష్టిలో బాగా కష్టపడి పనిచేసేవాళ్ళు; తక్కినవాళ్ళు పనికిమాలిన వాళ్ళు.

ఆయన మెప్పు పొందడంకోసం, అలాటి పనులను చెయ్యాలని వుండేదిగాని దానికి ఎలా కల్పించుకోవాలో తెలియక ఊరుకునేవాణ్ణి. అందువలన ఆఫీసులోని పనంతా నా నెత్తిమీద పడుతూండేది ఒకొక్కప్పుడు. అంత చేస్తున్నా అనవసరంగా చీవాట్లు తినడమూ మామూలు అవుతూండేది.


ఈ కష్టాల బరువుతో క్రుంగిపోతున్న నాకు, అంధకారంలో ఆశాకిరణంలా, సోమనాధం కలెక్టరుగా వస్తున్నాడనే వార్త తెలిసింది. ఇంక భయం లేదనిపించింది.

నా పన్నెండో ఏడునుండి, నా పదహేని మిదో ఏడువరకూ నేనూ సోమనాధం, కలిసి చదువుకున్నాం. అతను చాలా బీద కుటుంబంనుంచి వచ్చాడు. వాళ్ళది ఏలూరుకి దగ్గరలోనున్న వట్లూరు అనే పల్లెటూరు. అతను చదువుకోసం ఏలూరు వచ్చి, హైస్కూలులో ఫస్టుఫారంలో చేరాడు. అందరి ఇళ్ళల్లోనూ వారాలు



'ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర సచిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయకోరుతున్నాము. — సం॥

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్‌సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEl

వాయిదాల చెల్లింపుపై ట్రాన్‌సిస్టర్లు

వీనస్
(గ్యారంటీతో)
నెలకు రు. 5/-వంతున
చెల్లింపు, 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్‌సిస్టర్ పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. వివరములకు:
VENUS AGENCIES (7)
Roop Nagar, Delhi-7.

ఉచితము! ఉచితము!
తెల్ల మచ్చలు
అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసా మందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:
Western India Co., (V.N.)
P.O. Katri Sarai (Gaya)

# కీలుబొమ్మలు

కుదుర్చుకుని భోజనం చేసేవాడు. అతని తండ్రి తను చదువు చెప్పించలేననీ, ఎక్కడైనా పాలంపని నేర్చుకోమనీ అంటే, సోమనాథం పట్టుదలగా చదువుకుంటానని చెప్పి, ఏలూరు వచ్చి, తనంతట తను కాస్త ఉపకారస్తులని పేరుబడ్డ పెద్ద వాళ్ల ఇళ్లకు వెళ్లి వాళ్లసహాయం అర్థించి, స్కూలుఫీజూ, పుస్తకాలూ, బట్టలూ మొదలైనవాటిని సమకూర్చుకుని చదువుకోసాగాడు. అతను వుండడానికి మాయింట్లో వసతి కల్పించాం.

క్లాసులో ఎప్పుడూ ఫస్టు వచ్చేవాడు సోమనాథం. ఇంటర్మీడియట్‌దాకా ఇద్దరం కలిసే చదువుకున్నాం. తరువాత, ఆనర్సు చదవడానికి వాడు విశాఖపట్నం వెళ్లిపోయాడు. ఆ తరువాత మేము కలుసుకోలేదు. ఆనర్సులో యూనివర్సిటీ కంతటికీ ఫస్టుగా పాసయ్యాడనీ ఏదో కాలేజీలో ట్యూటరుగా చేరాడనీ, తరువాత ఐ. ఏ. యస్ లో సెలక్టయ్యాడనీ విన్నాను.

అలా వాడు కలెక్టరయ్యాడు. నేను బి. ఏ. పాసయి ఎక్కడా వుద్యోగం దొరక్క చివరికి తాలూకాఫీసులో గుమస్తాగా చేరాను.

మా యిద్దరి జీవన స్రవంతులూ కొన్నాళ్లు కలిసి ప్రవహించినా, తరువాత వాడి జీవితం, పచ్చని చేల మధ్య ప్రవహించే పంటకాలువలాగ ప్రకాశిస్తే, నా జీవితం ఇసుక ఎడారిలో ఇంకిపోయిన బురదకాలువలా ఎందుకూ పనికిరానిదై పోయింది. వాడు కలెక్టరుగా సుమారు పదేళ్లు నీచేవో వూళ్లు తిరిగాడు. అప్పటికి తాలూకాఫీసు గుమస్తాగా నా సర్వీసు పదేళ్లుదాటింది. నాకు నలుగురు పిల్లలు పుట్టారు. సంసార నిర్వాహణకూడా చాలా కష్టంగా వుంది.

నేను చాలాసార్లు జాతకం చూపించుకున్నాను. నా జాతకం చూడగానే నాకు శనిమహాదశ నడుస్తూ వుందనీ అందువలన కష్టాలనుభవిస్తున్నాననీ చెప్పారు. మరొక రెండేళ్లలో గొప్ప దశ ఎత్తుకుంటుందని చెప్పారు. ఈ మాటలు ఎన్నో ఏళ్లుగా వింటున్నాను. భాగ్య రాజ్యాధిపతులు ఎంతో శ్రమపడి నన్ను మహారాజుని చెయ్యాలని చూస్తున్నా ఆ శనిగాడు మార్గం అటువంటిదేదీ జరుగకుండా అడ్డుపడుతున్నట్లు కన్పిస్తోంది. ఈ జీవితానికి ఏ విధమైనా అభివృద్ధి! ఎదుగూ, బొదుగూ, వున్నట్లు లేదు.

నన్ను ఎప్పుడూ పలకరించి ఓదార్చేవి, నా ప్రియతమమైనవి ఆఫీసుఫైళ్లే. నా దైనందిన కష్టాలు మర్చిపోవడానికి ఆ ఫైళ్లలో తలదూర్చి పొద్దున్న పదినుంచి సాయంకాలం ఏడు గంటలదాకా గడిపేసేవాణ్ణి. జీవంలేని ఆ కాగితాలు, జీవంవున్న మనుషులలా కరుకుమాటలాడి మనసుని నొప్పించలేవు. ఇంట్లో ఎన్ని చికాకులు వున్నా ఆ ఫైళ్లముందు కూచుని అన్నీ మర్చిపోయేవాణ్ణి. మనుషులు నాయెడల నిర్దయగావున్నా అవిమాత్రం నన్నునిరాదరించవు. నా తలిదండ్రులు గరాబంపేరుతో నన్ను వట్టి చాతకాని వాణ్ణి చేశారు. నాభార్య నన్నొక అసమర్థుడి క్రింద జమకట్టి ఎప్పుడూ సాధిస్తుంది. ఆఫీసులో అధికారులచేత రోజూ చివాట్లు పడడమే నా బ్రతుకయి పోయింది. ఆఖరికి భగవంతుడు కూడా నన్ను నిర్దయగా వదిలిపెట్టేశాడు. ఎన్నివిధాల ఆయన అనుగ్రహం కోసం ప్రాకులాడినా అది అందని ద్రాక్షపండే అయింది.

ఇంత నిస్సారమైన జీవితాన్ని అనుక్షణం ఎదుర్కొంటూ, దానిని సవ్యంగా ఎదుర్కొనే సమర్థత లేకపోవడం వలన కలిగేబాధ ననుభవిస్తూ, ఇక బలవంతంగానైనా ఈ జీవితాన్ని అంతం చేసుకోవాలి అనే నిశ్చయానికి వస్తున్న సమయంలో సోమనాథం మాకు కలెక్టరుగా వస్తున్నాడనే వార్త తెలిసింది. మోడైన మనసు ఆశలనే చిగుళ్లు వేసింది.

అతను ఛార్జి పుచ్చుకున్న పదిరోజులకు నేను అతన్ని కలుసుకునే అవకాశం లభించింది. నా ఫైలొకటి చూపించడానికి అతని వద్దకు వెళ్లాను. ప్యూను నన్ను అతని ఆఫీసుగదిలోకి ప్రవేశపెట్టాడు. అతని ఆఫీసుగది విశాలంగా వుంటుంది. దానిలో మధ్యన ఒకటేబిలూ, ఆ టేబిలుకి అతను కూర్చునే వైపున ఒక కుర్చీ, రెండోవైపున నాలుగు కుర్చీలూ వున్నాయి. పైన 'ఫాను' తిరుగుతోంది. తెల్లని పాలుమీద ముదరు ఆకు పచ్చరంగు

కోటువేసుకున్నాడు. నల్లగా సన్నగా వుండే మనిషి. చిన్నప్పటిలాగే జుత్తు మొహం మీద పడుతోంది. నేనతన్ని చూస్తూ అతను నాకేవిధంగా స్వాగతమిస్తాడో అనేక సార్లు అనేకవిధాలుగా నే నూహించుకున్నవి జ్ఞాపకం తెచ్చుకున్నాను. 'హల్లో! మూర్తీ! ఎన్నాళ్ళకు కలుసుకున్నాం!' అని కావిలించు కుంటాడేమో; లేకపోతే ముభావంగా, 'ఏం మూర్తీ! కులాసాగా వున్నావా?' అంటాడో, నేను కలెక్టర్నని మర్చిపో. మనం చిన్ననాటి స్నేహితుల మని జ్ఞాపకముంచుకో అంటాడో అనుకునే వాణ్ణి.

గదిలోకి అడుగుపెట్టి అతని టేబిలు వైపు ఒక్కొక్క అడుగూ వేస్తూంటే, నా హృదయంలో ఎన్నో శబ్దాలు వినిపించ సాగాయి. అతను నావైపు చూడటం లేదు. తలవంచుకుని ఆఫీసు ఫైళ్ళను చూస్తున్నాడు.

దగ్గరగావెళ్ళి టేబిలువద్ద నించున్నాను ఒక్కొక్కక్షణం ఒకొక్కయుగంలా వుంది. ఎప్పుడు నా వంక చూస్తాడా? ఎప్పుడు నన్ను గుర్తుపడతాడా? అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నాను. నేనే పలకరిద్దామా—అనుకున్నాను. కాని, ఎంతైనా అతను అధికారికదా—!

అతను నావైపు తలెత్తి చూశాడు. ఆ చూపులో ఏ విధమైన ఆత్మీయతా లేదు. కలెక్టరు ఒక గుమస్తాను చూసినట్లుంది ఆ చూపు.

జీవితంలో ఉన్న తమాషా ఏమిటంటే, నువ్వు భవిష్యత్తు గురించి వెయ్యి విధాలుగా ఆలోచించినా సరే, జరిగేది మాత్రం ఈ వెయ్యిరకాలుగానూ కాక, వెయ్యిన్నొకటో విధంగా వుంటుంది.

నేను తెచ్చిన ఫైలుచూసి, 'సరే, నువ్వెళ్ళు' అన్నాడు. ఆ అనడం కలెక్టరు అన్నట్లుందిగాని, నా స్నేహితుడు సోమనాథం అన్నట్లు కాదు.

అంతే! నాకు దానిఅర్థం బోధపడింది. అతను నన్ను గుర్తించ దల్చుకోలేదు.

గది బయటికివచ్చి కొద్ది క్షణాలు నిలబడ్డాను.

వర్షం కోసం అలమటించి పోయిన రైతు; ఆకాశంలో మేఘాన్ని చూడగానే పొంగిపోతాడు. అతని హృదయం ఆనందంతో గంతులేస్తుంది. సోమనాథం వచ్చినప్పుడు కూడా నా హృదయం అలాగే గంతులేసింది. వర్షిస్తుందన్న మేఘం, వర్షించకపోతే రైతుకు ఆ శా భం గం కలగడం సహజం. కాని దానికన్నా బాధాకరమైనది మరొకటుంది, వర్షం కురిపిస్తుందన్న మేఘం తనతో ఉరుముల్నీ మెరుపుల్నీ తోడుతెచ్చుకుని పెనుతుఫాను సృష్టించి, పొలాల్ని నీటిలో ముంచేస్తే రైతుకెంత కష్టంగా వుంటుంది! పొలంలో నీళ్లు మొలలోతున్నాయి. ఇక ఈ ఏటికి పంట సున్నాయే...అన్నబాధతో రైతు పరిస్థితి ఎంత హృదయ విదారకంగా వుంటుంది.

సోమనాథం రాక నాలో పెనుతుఫాను సృష్టించి, దుఃఖవర్షంతో నా ఆశలనే పంటను పూర్తిగా నాశనం చేసింది. ఇక ఈ జీవితానికి మంచిరోజులు సున్నాయేనని పించింది.

ఆశలన్నీ తుడుచుకుపోయాయి. నాదొ


మీరు తాంబూలము వేసుకొంటారుగా!
'పిల్లి' మార్కు
పాన్ మసాలా పౌడర్




తమలపాకులు, వక్క, సున్నముతో
ఒక చిటికెడు 'పిల్లి' మార్కు
పాన్ మసాలా పౌడర్ వేసుకోండి.
'పిల్లి' మార్కు పాన్ మసాలా పౌడర్
మీ తాంబూలమునకు రుచి,
సువాసన ఇచ్చును. అన్ని సుగంధ
ద్రవ్యములతో కూడినది 'పిల్లి' మార్కు
పాన్ మసాలా పౌడర్.



అరోమేటిక్ కెమికల్ & ఆయిల్ కంపెనీ
7A, సింగన్న నాయక్ వీధి, మద్రాసు-1.
పో. బా. నెం. 1267 • ఫోన్: 22099

స్నేహితుడూ మాయింట్లో వారాలు చేసుకు చదువుకున్నవాడూ నన్ను నిర్దయగా పొమ్మన్నాడు. కనీసం నన్ను గుర్తించినట్లు చిరునవ్వైనా నవ్వలేదు ఎంత పొగరొచ్చింది! అందుకే నడమంత్రపుసిరి అంటారు పెద్దలు. తను ఏవిధంగా పైకి వచ్చాడో, నేనూ మావాళ్లూ అతని కేవిధంగా ఆశ్రయమిచ్చి సహాయంచేశామో మర్చిపోయాడు. చిన్నప్పుడు నావి కొంచెం చిరుగుపట్టిన లాగులు అమ్మ అతనికి ఇస్తూండేది. నేను కొంచెం బొద్దుగా వుండేవాణ్ని. నా లాగులు వాడికి వదులైతే వాటిని సరిచేయించడానికయ్యే ఖర్చుకూడా ఇచ్చేది మా అమ్మ. అలా మావాళ్లచేత ఆదరించబడ్డ సోమనాథం, ఇప్పుడు కలెక్టరవబట్టే నన్ను గుర్తించడం మానేశాడు!

అసలు నా గ్రహస్థితిని నిందించుకోవాలిగాని, సోమనాథాన్ని అంటే లాభమేముంది? నా రోజులు బాగులేకపోబట్టే, నా స్నేహితుడు కలెక్టరుగావచ్చికూడా నాకు లాభం లేకపోయింది. ఆరోజు రాత్రి నాకు తిండి సహించలేదు.

తరువాత నెలరోజులు నా జీవితం అంధకార బంధురంగా గడిచింది. ఇంతలో ఈ ప్రయాణం తగిలింది.

నా ఆలోచనల కంతరాయంగా రైలుకి లైన్ క్లియర్‌గంట కొట్టారు.

మరొక అరగంటలో రైలు వస్తుంది.

ఆరోజు సంఘటనలు జ్ఞాపకంవచ్చాయి.

మామయ్యకి వంట్లో బాగులేదన్న విషయం కొద్దిరోజులుగా నాకుతెలుసు. వారంరోజుల క్రితం వచ్చిన ఉత్తరంలో మామయ్య పరిస్థితి చాలా అధ్వాన్నంగావుందనీ, కింగ్ జార్జి హాస్పిటలులో చేర్పించామనీ రాసివుంది. నేనువెళ్లి మామయ్యను చూడాలనుకుంటూండగానే మరో వుత్తరమూ, టెలిగ్రామూ వచ్చాయి.

మధ్యాహ్నం రెంటిండికి ప్యూను గంగయ్య రెండు టెలిగ్రాములు తెచ్చి, ముందర ఒకటి నాచేతిలో పెట్టాడు: దాని కవరుపై పేరుచూసి 'ఇది నాదికాదయ్యా' అన్నాను.

'అయితే మీది యిది సార్' అని మరొకటి నా చేతికిచ్చి 'అది కలెక్టరుగారి సొంత టెలిగ్రాం. యిప్పటికి

# క్రీః బొమ్మలు

నాలుగు టెలిగ్రాములు వచ్చినా, ఒక్కటీ చింపి చూసుకోడానికి ఆయనకు తీరుబాటు దొరకటం లేదు. అమ్మగారిదగ్గరకే వెళ్తున్నాయి. రేపు ముఖ్యమంత్రిగారు వస్తున్నారని తెగ'బిజీ'గా వున్నారు' అంటూ టెలిగ్రామ్ తీసుకుని వెళ్లిపోయాడు.

నాకు వచ్చిన టెలిగ్రాములో మామయ్య మరణశయ్యమీద వున్నాడనీ, నన్ను వెంటనే బయల్దేరి రమ్మని అందులోవుంది. వెంటనే బయల్దేరితే తెల్లవారేసరికి విశాఖపట్టణం వెళ్లచ్చుగాని తాసిల్దారుగారి దగ్గర సెలవు మంజూరు చేయించుకొని బయల్దేరేసరికి రైలు అందుతుందన్న ఆశ పోయింది. ఇంటికివెళ్లి మా శ్రీమతికి విషయం చెప్పాక, ఒక్కుమ్మడిగా మా కొచ్చిన కష్టాలన్నిటినీ తల్చుకుని, ఈ ప్రయాణానికి అయ్యే ఖర్చునీ, దానివలన వచ్చే నష్టమూ చర్చించి ఏమైనా వెళ్లక తప్పదనీ, తక్కిన విషయా లెలా వున్నా బాంధవ్యాలూ, అనుబంధాలూ మాత్రం విస్మరించడానికి వీలులేదనీ, ఖర్చుతగ్గడానికి నేనొక్కడినే వెళ్లివస్తే చాలుననీ నిర్ణయించుకున్నాం.

బండి వస్తున్నట్లు కన్పించింది. అప్పటికి రాత్రి రెండుగంటలయింది: బండి ఏలూరు ప్లాటుఫారముమీద కొచ్చేసరికి మరొక పది నిముషాలయింది బండి ఆగాక, ఎలాగో అతికష్టంమీద థర్డు క్లాసు కంపార్టుమెంటులో కూచునే జాగా సంపాదించగలిగాను.

మర్నాడు సాయంకాలం అయిదు గంటలకి, బండి వాల్తేరుస్టేషను చేరింది, ప్రయాణమంతా కునికిపాట్లలోనే గడిపాను.

రైలుదిగి, స్టేషనునుండి తిన్నగా హాస్పిటలుకే బయల్దేరాను. నాకు రాసిన వుత్తరంలో వివరాలన్నీ రాశారు కాబట్టి మామయ్య ఎక్కడుండేదీ కనుక్కోవడం సులభమే నేను హాస్పిటలు జేరుకునేసరికి ఆరుగంట లయింది.

తమ ఆప్తుల్ని చూడడానికి వచ్చిన వాళ్లు కొందరు తిరిగి వెళ్తున్నారు. 'సర్జికల్' వార్డు ఎక్కడుందో కనుక్కొని అక్కడికి బయల్దేరాను. దారిలోనున్న వార్డులలో ఎన్నో మంచాల వరుసలూ వాటిమీద నున్న రోగుల ఆకారాలూ కన్పిస్తున్నాయి. వీరంతా జీవన్మరణాల మధ్య ఊగిసలాడుతున్నారు.

సర్జికల్ వార్డులో, ముందున్న వరండాలో ఒక టేబిలువద్ద ఒక నర్సూ, మరొక యువకుడూ మాట్లాడుకుంటున్నారు నన్నుచూడగానే నర్సు, 'ఏమిటి?' అన్నట్లు నావైపు చూసింది, నా చేతిలోనున్న సంచీనిబట్టి గాబోలు నేను పరాయి వూరునుంచి వచ్చినట్లు తెలుసుకుంది.

నేను మామయ్య పేరూ, జబ్బూ మొదలైన వివరాలు చెప్పి అతనికోసం వచ్చానని చెప్పాను. నేనుచెప్పిన వివరాలు విని ఆ వ్యక్తి ఆ వార్డులో లేడని అంది. నాకు వచ్చిన వుత్తరం చూబిద్దామనుకున్నాను గాని, ఆ వుత్తరం కన్పించలేదు. నా తత్తరపాటు గ్రహించిన నర్సు 'మీరెక్కడనుండి వస్తున్నారు?' అని అడిగింది.

'ఏలూరు' అని చెప్పాను.

'అయితే మీకోసమే కాబోలు 13 వ నెంబరు బెడ్డుమీదనున్న రోగి కలవరిస్తున్నాడు. అతన్ని చూస్తారా?' అంది. బహుశా అతను మామయ్యే అయివుండవచ్చుననీ, నర్సు పొరబడిందేమోననీ అనిపించి తలూపాను.

నర్సు నన్ను వార్డులోపలికి తీసికెళ్లింది. పదమూడవ నెంబరు బెడ్డుదగ్గరకు వెళ్లగానే మళ్లీ ఆశాభంగం కలిగింది. ఆబెడ్డుమీదనున్న రోగి చాలా ప్రమాద పరిస్థితిలో వున్నట్లు కన్పిస్తుంది మొహం ఉబ్బివుంది, అరమూసిన కన్నులతో చూడలేకపోతున్నాడు. విపరీతంగా ఆయాసపడుతున్నాడు. ముక్కులోంచి రబ్బరుగొట్టం ద్వారా ప్రాణవాయువు ఎక్కిస్తున్నారు. కాలికి కట్లు వున్నాయి. అతను మామయ్య కాడు. ఆవిషయం చెప్పేసి వెంటనే తిరిగి వెళ్లిపోదామనుకున్నానుగాని, ప్రక్కబెడ్డుమీద రోగి అన్నమాటలు నాకాళ్లు కదలకుండా చేశాయి.

'వచ్చారా! మీకోసం రెండురోజులనుంచీ ఆ వ్యక్తి ఎలా కొట్టుకుపోతున్నాడో చెప్పలేం. పాపం! తీరా మీరు వచ్చేసరికి మిమ్మల్ని గుర్తుపట్టలేని స్థితిలో వున్నాడు' అన్నాడు. సుమారు ఏభైఏళ్ల వయస్సులో వున్నాడు. అతని మొహంలో జాలీ, సానుభూతీ, ప్రేమా నిండివున్నట్లు

కన్పిస్తుంది: మాటాన్లాడుతూంటే, అతని కళ్లు చెమరుస్తున్నట్లుంటాయి. జుట్టు పండిపోయి వుంది. కాలికి కట్టువుంది. తక్కిన మనిషంతా బాగానే వున్నాడు.

అతను తప్పు అభిప్రాయంలో వున్నాడనీ, నేనెవరో ఆ రోగికి తెలియదనీ, నాకూ అతనికీ ఎలాంటి సంబంధమూ లేదనీ చెప్దామనుకున్నాను కాని ఆ ప్రక్క బెడ్డు మీద రోగి అంతటితో వూరుకోలేదు.

మళ్లీ అతను, 'కన్న తండ్రిని అటువంటి స్థితిలో చూసినప్పుడు మీకు కలిగే బాధ నేనూహించగలను. అతను వచ్చిన దగ్గరనుండీ అన్ని విషయాలూ చెపుతూనే వున్నాడు. ఆయన సహాయం లేకుండా మీ అంతట మీరే ఇంతటి గొప్పస్థితికి వచ్చారన్నాడు. అసలు మీకు తీరిక వుంటుందో లేదో, రాగలరో లేదో అని కూడా అనుకున్నాడు. తను ఆఖరి క్షణాలలో మిమ్మల్ని చూసి, మీరు తన ప్రక్కన వుండగా తన ప్రాణంపోతే చాలునని అనేవాడు. పోనీండి కళ్లతో చూడలేకపోయినా మీరు అతనిని స్పృశిస్తే అతను మీరు వచ్చారని గ్రహిస్తాడు' అని ఆ వ్యక్తి చెయ్యిపట్టుకోమని సూచించాడు.

ఎందుకో నా కళ్లవెంట నీళ్లు తిరిగాయి.

నా ఎదుట బాధలోనున్న వ్యక్తియొక్క అవ్యక్త కోరికల వలనా, అసహాయస్థితి వలనా కాబోలు, నా మనసులో ఏ భావాలున్నా నా నోటివెంట అవి రాకుండా గొంతుకలో ఏదో అడ్డుపడింది.

నేను చెప్పలేను...! ఆ వ్యక్తి నావాడు కాడని, వదిలి వెళ్లిపోయే కర్కశత్వం నాలో విజృంభించలేదు. ఒక తోటి వ్యక్తి అంత్యదశలో వున్నప్పుడు, నా యధాశక్తి ఆ జీవికి తోడ్పడాలనే కరుణ నాలో పెల్లుబికింది. బహుశా, ఒకరి పనులు నామీద వదిలితే, కాదని చెప్పలేని దౌర్బల్యం కూడా నాలో వుండడంవలన కూడా అలా ప్రవర్తించి వుంటాను.

'మీరు కొంచెం ధైర్యంవహించి ఆయన ప్రక్కని కూచుని, ఆయనకు మనశ్శాంతి కలిగించండి' అని ప్రక్క బెడ్డుమీదనున్న రోగి చెప్పినమాటలు నాకర్తవ్యాన్ని బోధించాయి.

పదమూడో నెంబరు బెడ్డుమీదనున్న రోగిచెయ్యి నా చేతిలోకి తీసుకుని అతని ప్రక్కన కూర్చున్నాను.

అలా కూర్చున్న కొద్దిసేపటికి ఆ వ్యక్తిలో చిన్న కదలిక కలిగింది బహుశా అది తనవాళ్లెవరో తనవద్దకు వచ్చారన్న గ్రహింపువలన కావచ్చు. మూతపడిన కళ్లు కొంచెం తెరవడానికి ప్రయత్నించి కొద్ది క్షణాలుమాత్రమే కొంచెం తెరువగలిగి, మళ్లీ మూసివేసి, ఆయాసంతో రొప్ప సాగాడు. అతని బాధను చూడలేకపోతున్నా, అతనిని వదిలివెళ్లే ధైర్యంలేక అలా అతనినిచూస్తూ కూర్చుండి పోయాను. నా చెయ్యీ అతని చెయ్యీ హత్తుకుపోయి వుండడంవలన, మా నోటివెంట పలకరింపులు జరుగకపోయినా మా హృదయాలు మాత్రం ఒకదానితో ఒకటి సంభాషిస్తున్నట్లనిపించింది.

'నా శారా! మీరు వచ్చినట్లు గ్రహించిన తరువాత అతని మొహంలో ఎంత ప్రశాంతత వచ్చిందో? మీరు తన ప్రక్కనే వున్నారనే భావనవలన అతను తనబాధను మరింత ధైర్యంగా ఎదుర్కోగలడు' అన్నాడు. అవునన్నట్లు తలూపాను. ప్రక్క బెడ్డుమీద రోగి నాకిస్తున్న ప్రోత్సాహం నాలో మరింత శక్తిని కలిగించింది.

ఇతరులు మనగురించి మంచిగా అనుకోవాలని, మనం ఎన్నిరకాల మంచిపనులూ, ఒకొక్కప్పుడు అర్థంపర్థంలేని పిచ్చిపనులూ కూడా చేస్తామో తల్చుకుంటే, ఆశ్చర్యంగా వుంటుంది!

నేను ఎందుకోసం ఇక్కడికి వచ్చానో అవతల మామయ్య విషయం కనుక్కోవడం ఎంత అవసరమో, ప్రక్కబెడ్డుమీద రోగికి చెప్పి, ఈ రోగిని అతనికి వప్పచెప్పి వెళిపోదామని రెండుమూడుసార్లు కదలబోతే, నా చేతిని పట్టుకున్న ఆ వ్యక్తి చెయ్యి నన్ను మరింత గట్టిగా పట్టుకుంది. ఆ వ్యక్తి తనపట్టు వదిలేటట్లు లేదు. నేను నిస్సహాయంగా కూచున్నాను.

ప్రక్కబెడ్డుమీద రోగి, ఈ వ్యక్తి గురించి కొంత చెప్పాడు. మధ్యాహ్నమే, ఈ కేసు లాభంలేదని డాక్టర్లు అనుకోవడం తను విన్నాడట. ఆఖరి క్షణాలలో కొడుకునైన నేను రావడంవలన చనిపోయేటప్పుడు నోట్లో నీళ్లైనా పోసే అవకాశం నాకు కలిగిందన్నాడు.

అది విన్నప్పుడు నాకు చాలా కష్టం కలిగింది. నేనెవరు? అతనెవరు? నాకతనేమీకాడని చెప్పెయ్యాలని నా హృదయం ఎంతో ఆరాటపడింది. అలా చెప్పడంవలన నాకుగాని, ఆ ప్రక్కబెడ్డు మీద రోగికిగాని ఏమీ నష్టంలేదు.

కాని నా అంతరాత్మ, మృత్యువుతో పోరాడుతున్న ఆ 13వ నంబరు బెడ్డు మీద వున్న రోగియొక్క ఆఖరి ఆశలు నేలమట్టం చెయ్యడానికి నాకేం హక్కుందని ప్రశ్నించింది, తన కొడుకే తన పక్కకు వచ్చి కూచున్నాడనే భ్రమలో


కావలెను

నెలకు రు. 650 జీతము లేక చక్కని కమిషన్ పద్ధతిమీద జపాన్ తరు చీరెలు, టెరిలిన్ సూటింగులు, రెడీమేడ్ ఉడుపులు, ... న్ ... క్కు, ప్లైన్ వస్త్రాలకు ఆర్డరు తెచ్చుటకు సేల్సుమెన్ కావలెను. శాంపిల్సుకు వెంటనే వ్రాయ గోరడమైనది.

ARVIND AGENCIES (5)
Post Box 1408 Delhi-6.



ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవిపిల్సు" వాడండి

ఫుల్‌కోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెల రు 11/- సగంకోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు ... ప్రతిచోటదొరకును



దేవి పిల్సు ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు దేవిపిల్సు బాగుగ గుణమిచ్చును


1 అన్నిసందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును 2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

MFRS SEENU & CO., MADRAS-21

ఖ్యాతి కెమిస్టులు మరియు డ్రగ్గిస్టు లందరివద్ద లభించును.

Advt. Permitted under G.O. MS. No. 1121

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



"బ్రా బ్రా" పాలిమాతో 3 బ్యాండ్, ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టరును నెలకు రు. 5/- వంతున చెల్లించే పద్ధతిన పొందండి. ప్రతి గ్రామమునకు, నగరమునకు పంపగలము. నేడే వ్రాయండి:

HIND AGENCIES (67)
Kolhapur Road, Delhi-7.

ఎలెక్ట్రిక్ & రేడియో
ఇంజనీరింగ్ కోర్సు

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియో రిపేరింగ్, ఆసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్ వైజరీ, వైరింగ్ వగైరాలకు సమగ్రమైన గైడ్ (800 బొమ్మలు గలది). రు. 12-50. వి. పి. పోస్టేజి రు. 2.

SULEKHA BOOK DEPOT
(E) ALIGARH.

కలం స్నేహితులు కావాలా?

ఒంటరిగానున్న మీకు దేశ విదేశాలలోని స్త్రీపురుషులతో మిత్రత్వం ఏర్పరచి, వివాహ, వ్యాపార ... యింకా అనేక విషయాలలో సహాయం చేసేందుకు వెలసిన కల్పతరువు "స్నేహ మంజరి". నేడే సభ్యులుగా జేరేందుకు 20 పైసల స్టాంపు పంపుతూ వివరములకు వ్రాయండి.

స్నేహ మంజరి,
మచిలీపట్నం (A. P.)

వరి బీజం, బుడ్డ

దుర్మాంసం, దుర్నీరువున్నా, నరముల వాపువున్నా మా కెమికల్ రబ్బర్ తొడుగు బీజాల్ని రాత్రిళ్ళు ధరిస్తున్న, దీని ధాటికి, కరిగి క్షీణించి, చిన్న సైజు అయిపోవును. గ్యారంటీ చికిత్సఇది, సైజు వ్రాసి రు 20 పంపిన రిజిస్టర్డ్ పోస్టులో పంపుతాం.

రామచంద్ర ఫార్మసీ, చెన్నూరు పోస్టు, గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా (ఆంధ్ర)




వున్న ఆ వ్యక్తి, నామాటలు విని ఏమైపోతాడు? ఇంక కొద్దిసేపు ఓపికపట్టే ఆ వ్యక్తియొక్క ఇహలోకయాత్ర ముగుస్తుంది. అప్పుడు నేనేం చెప్పినా అతని నేమీ బాధించదు.

అప్పటికి రాత్రి పదిగంటలైంది. నర్సునిపిల్చి ప్రక్క బెడ్డుమీద రోగి ఏదో మాట్లాడుతున్నాడు. వార్డు కిటికీలోంచి ఆకాశం వైపుచూశాను. చంద్రుడు లేడు గాని నక్షత్రాలు మెరుస్తున్నాయి. అవి, ఈ శరీరమనే ఖైదునుంచి తప్పించుకు రమ్మని ఆత్మ నాహ్వానిస్తున్నట్లున్నాయి.

అతను నాచేతిని విడువకుండా అలా పట్టుకుని, ఎగశ్వాస పీలుస్తూ, సగం మూతపడ్డ కళ్ళతో నావైపు చూడాలని ప్రయత్నిస్తూ, ఆ రాత్రిలో చాలా భాగం వరకూ మృత్యువుతో పోరాడుతూ నే వున్నాడు. అతని మరణవేదన చూస్తుంటే, నాలో ఒకప్రక్క దుఃఖమూ మరొక ప్రక్క సానుభూతీ కలుగసాగాయి. నాలో క్రమంగా 'అతనెవరో నేనెవరో—' అన్న భావనపోయి, అతను నా ఆత్మీయుడనే భావం కలుగ సాగింది. అతనికి మరి కొంత సదుపాయం కలిగించాలనీ, అతని బాధను వీలైనంత తగ్గించాలనీ ప్రయత్నించ నారంభించాను. నర్సుని పిల్చి అతనికి మందేమైనా ఇవ్వాలేమో కనుక్కున్నాను. మందు అవసరం లేదనీ, అప్పుడప్పుడు గ్లాసుకోసు నీళ్ళు పొయ్యమని చెప్పింది.

అట్లాగే అరగంట కొకసారి అతని నోట్లో గ్లాసుకోసునీళ్ళు పొయ్యసాగాను.

అలాపోసిన నీళ్ళు అతి కష్టంమీద మింగుతూండేవాడు. తెల్లవారు జామున నాలుగు గంటలకు మాత్రం మరి మింగ లేదు పోసిననీళ్ళు కారిపోసాగాయి. శ్వాస ఆగిపోయింది. నాకు అనుమానం వేసి నర్సుని పిల్చి చూపించాను. ఆమె అతను చనిపోయాడని చెప్పింది.

నాలో వెంటనే కలిగిన భావం విచారం కాదు; విరక్తి అని చెప్పవచ్చును. మనసుకు విశ్రాంతి కలిగినట్లైంది. నా బాధ్యత తీరింది కాబట్టి, వెళ్ళిపోవా లనుకున్నాను. చనిపోయిన వ్యక్తి అంత్యక్రియలు సంగతి ఆలోచించాను.

ఏది ఏమైనా, రాత్రంతా పడిన శ్రమ వలన, కాస్త కాఫీ తాగితేగాని శరీరం స్వాధీనంలోకి వచ్చేటట్లు లేదు. బయటకువెళ్ళి కాస్త కాఫీ త్రాగి రావాలని నిర్ణయించుకున్నాను.

ప్రక్క బెడ్డుమీద రోగి నిద్రపోతున్న వాడల్లా కళ్ళుతెరిచి నావైపు చూశాడు. అతనికి జరిగిన సంగతి చెప్పాను. అతను విచారించి నన్నోదార్చ నారంభించాడు. అప్పుడతనికి అసలు విషయం చెప్పాను. నాకూ ఆ చనిపోయిన వ్యక్తికీ ఏమీ సంబంధంలేదనితెలుసుకుని అతను విభ్రాంతుడయ్యాడు. అతని కండ్లలో నీళ్ళు పెల్లుబికాయి. ఏమీ మాట్లాడలేక తడబడ్డాడు. నేను కొద్దిసేపటిలో మళ్ళీ తిరిగి వస్తానని బయల్దేరాను.

హాస్పిటలు బయట, కొద్దిదూరంలో వున్న హోటలు పద్మవిలాస్‌వద్ద మొహం కడుక్కుని కాఫీ త్రాగాను. తల దిమ్ముగా వుంది. అలా కూచుని కొంచెంసేపు ఆలోచించాను. మామయ్య సంగతేమయినట్లు? ఆ వుత్తరం కనిపిస్తే బాగుండును. మళ్ళీ ఒకసారి ఆ ఉత్తరంకోసం నా జేబులన్నీ వెదికాను. ఈసారి చటుక్కున జ్ఞాపకం వచ్చింది. ఐనీను జేబులో పెట్టాను ఆ వుత్తరాన్ని. అది తీసి చూసుకుని వెంటనే హాస్పిటలుకు వెళ్ళాను.

దారిలో నాకు, మామయ్యగురించి వచ్చిన నేను, తెల్లవార్లూ మరొక వ్యక్తివద్ద గడిపానంటే — మావాళ్ళు ఏమంటారో?— అన్న సందేహం వచ్చింది. వాళ్ళు నన్ను, 'నువ్వు వట్టి దద్దమ్మవిరా! ఎవరో, వాళ్ళబ్బాయికోసం ఎదురుచూస్తున్నాడని తెల్లవార్లూ వాడిదగ్గర పడివుంటావా, నీ పన్లు మానుకుని, ఇతరులకోసం వ్యర్థమైన పనులు చేస్తావు కాబట్టే నీ జీవితం ఇలావుంది!' —అంటారు. అయినా నేనేం చెయ్యగలను?— నన్నలా పెంచారు.

నర్సు ఈసారి నేను చెప్పిన వివరాలన్నీ విని, ఆ పేషంటుని ఆ క్రితంరోజే 'డిశ్చార్జి' చేశారని చెప్పింది. అంటే మామయ్యను ఇంటికి తీసుకు వెళ్ళిపోయారన్నమాట. నేను వెంటనే వాళ్ళవద్దకు వెళ్ళాలి. నా సంచీ తీసుకోవడానికి పద మూడవ నెంబరు బెడ్డువద్దకు వెళ్ళాను.

అక్కడ నాకు సోమనాథం కన్పించేసరికి ఆశ్చర్యం వేసింది. అతనూ నన్నుచూసి ఆశ్చర్యపడ్డాడు. ప్రక్కబెడ్డుమీద రోగి, సోమనాథంతో, నన్నుచూపించి, 'ఆయనే'. అంటున్నాడు. నేను దగ్గరికి వెళ్ళగానే, 'నువ్విక్కడికెలా వచ్చావు మూర్తీ?' అని అడిగాడు.

తను కలెక్టరు నన్న విషయం మర్చిపోయి, నా చిన్నతనపు స్నేహితుడిలా పలకరించాడు. అంతేకాక ఏదో తీవ్రమైనబాధలో వున్నట్లు కన్పించాడు. 'నేను మామయ్యకి వంట్లో బాగులేదంటే వచ్చాను. తెల్లవార్లూ ఈ బెడ్డు దగ్గరే వున్నాను. మామయ్య నిన్నప్పొద్దున్న డిశ్చార్జి అయిపోయాడని ఇప్పుడే తెలిసింది.' అన్నాను.

సోమనాథం, కొద్దిసేపు మౌనంగా వుండి తరువాత గద్గద స్వరంతో, తలవంచుకుని పదమూడవ నెంబరు బెడ్డుమీద వ్యక్తిని చూపిస్తూ 'ఈయన మా నాన్నే మూర్తీ. నేను సరైన టైముకి రాలేకపోయాను. కొన్ని కారణాలవలన నిన్న రాత్రివరకూ నాకీసంగతి తెలియలేదు. నాన్నకి యాక్సిడెంటయి ప్రమాదపరిస్థితిలో నున్నట్లు తెలియగానే బయల్దేరి వచ్చేశాను. కాని నేను వచ్చేసరికి అంతా అయిపోయింది...' అని శవంకేసిచూసి 'నాన్న నన్నొదిలిపెట్టివెళ్ళిపోయాడు' అని చేతులతో మొహం కప్పుకుని ఏడ్చేశాడు.

అతని బాధచూస్తుంటే నా హృదయం ద్రవించి పోయింది. అతని భుజం మీద చెయ్యివేసి, 'విచారించకు సోమనాథం. మనం అంతా ఆ విధి చేతులోని కీలుబొమ్మలం' అన్నాను.

అతను కళ్ళు తుడుచుకుంటూ, 'అవును మూర్తీ, మనం విధి చేతిలోని కీలుబొమ్మలమే.' అని మౌనంగా ఏదో ఆలోచించసాగాడు. నేనూ కొంచెంసేపు మాట్లాడలేక పోయాను. అతను ఎంత అహంభావంకల వ్యక్తైనా, తండ్రిని పోగొట్టుకుని పుట్టెడు దుఃఖంలో వున్నాడు. అటువంటివాణ్ణి అలా వదిలి వెళ్ళటం సబబా? కాదా? అని ఆలోచించాను. చివరికి నా వుద్దేశం బయటపెట్టాను. 'నేనూ వూళ్ళో మామయ్యగారింటికి వెళ్ళిపోతాను.' అన్నాను.

సోమనాథం అర్థం కానట్లు నావైపు చూశాడు.

తరువాత జాలిగా నాతో, 'కొంచెంసేపు నాకు తోడుగా వుండు మూర్తీ, నాన్నని ఏలూరు తీసికెళ్ళిపోతాను.' అని దుఃఖంలో మరేమీ అనలేకపోయాడు. నేను అలాగేనని తలూపాను. అతను డాక్టర్లతో మాట్లాడడానికి వెళ్ళిపోయాడు.

సుమారు రెండు గంటల తరువాత శవాన్ని టాక్సీలో ఎక్కించగలిగాం.

నేనూ, సోమనాథం, డ్రైవరూ, ముందుసీటులో కూచున్నాం. హాస్పిటలు బయటికి వచ్చేశాక నేను కారుదిగి పోతానన్నాను. సోమనాథం తలూపి, కారు ఆపించాడు. నేను దిగగానే అతనుకూడా నా వెనకాలే దిగాడు. ఒకక్షణం ఇద్దరం మౌనంగా నిలబడ్డాం. ఇద్దరికీ ఏదో మాట్లాడాలని వుందిగాని, ఏం మాట్లా




డాలో తెలియటం లేదు.

'నన్ను క్షమించు మూర్తీ' అన్నాడు సోమనాథం మెల్లిగా, తలవంచుకుని.

'ఆ!' అన్నాను ఏదో ఆలోచిస్తున్న నేను.

'నువ్వు నాకు చేసిన ఉపకారం నా జన్మలో మర్చిపోలేను నాన్నకు ఆఖరి ఘడియలలో మనశ్శాంతి కలిగించావు. నువ్వే గనుక ఆ రాత్రంతా ఆయనవద్ద గడపక పోతే ఆయన ఆత్మ ఎంత ఘోషించి వుండేదో!' అన్నాడు. అతను నన్ను పొగుడుతున్నందుకు నాకు సిగ్గేసింది.

'ఆ. దాని దేముందిలే. ఆయన్ని ఆ స్థితిలో చూసిన వాళ్ళెవరైనా అలాగే చేస్తారు' అన్నాను.

'చెయ్యరు మూర్తీ; చెయ్యరు: ఎవరో నీలాంటి అమాయకులు తప్పితే మరెవరూ అటువంటి పరిస్థితులలో అలా చెయ్యరు. లోకంలో ఇంకా మంచితనం వుందని నిరూపించడానికి నీలాటివాళ్ళు చాలు. తక్కినవాళ్ళంతా నాలాటి వాళ్ళే. నా భార్యను సంతృప్తి పరచడంకోసం, నాన్న నన్ను వదిలివెళ్ళిపోయినా, వూరుకున్నాను. నాన్న 'మళ్ళీ నిన్ను చూసే ప్రాప్తముందో లేదో' అని కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. చివరి కలాగే అయింది' అని సోమనాథం కళ్ళు తుడుచుకుంటూంటే, నాకు ఆశ్చర్యం వేసింది.


## మీకు ఆనందాన్నిచ్చే పుస్తకాలు

1. **తెలుసుకోదగ్గవి**: మీ జీవిత సుఖసంతోషాలకు అనేకవందల అద్భుత విషయాలు. వెల రూ. 3-50
2 **అద్భుత హాస్యకథలు!** మీరునవ్వి ఇతరులను నవ్వించటానికి కొన్నివందల వినోదకథలు రు 3-50
3. **చేతిపనులు**: చిన్నపరిశ్రమలకు, సర్దాకిఎన్నోరకాల సరకులు సులభంగా చేసుకొనే పద్ధతులు. రు 3-50
4. **మంత్రశక్తి**: మీ కోర్కెలు నెరవేరటానికి వివిధ మంత్రాలు, వాటి సాధన రహస్యాలు. రూ. 3-50
5. **జీవితరహస్యాలు**: మీదాంపత్యజీవితాన్ని ఆనందమయం చేసే అనేక కామసూత్రాలు. రు 3-50
6 **యువతి**: స్త్రీలను గురించి తెలుసుకోవలసిన అనేక అద్భుత కుతూహల విషయాలు. రు 3-50
7. **సంతానము**: కామ సుఖాలనుభవించుచు కూడ గర్భం రాకుండా 60మార్గాలు. రు 3-50

పోస్టుఖర్చులుచితం. **దేశసేవ, ఏలూరు,** ఆంధ్ర కు వ్రాస్తే వి. పి. పోస్టు ద్వారా పంపబడును.

Swastik


# కీలుబొమ్మలు

'నీ భార్యను సంతృప్తి పరచడం కోసమా?'

'అవును. దానికీ, మా నాన్నకి పడలేదు. మానాన్న పల్లెటూరు రైతవడం వలన ఆయనకు పట్నవాసపు భేషజాలు తెలియవు. నా భార్య చదువుకున్నదే కాక, పెద్ద ఆఫీసరు గారి కూతురు. ఆమె తండ్రికూడా కలెక్టరే. అందువలన ఆమెదంతా నాగరికత ఉట్టిపడే ప్రవర్తన. అది సాంప్రదాయ విరుద్ధమని మా నాన్న వాదన. వీరిద్దరి మధ్యా నేను నలిగిపోయాను చివరికి ఇద్దరిలో ఎవరో ఒకరు మాత్రమే నాదగ్గర వుండగలరనీ, ఇద్దరూ వుండలేరనీ తేలింది.'

'అందుకే మీనాన్న నిన్ను విడిచి వెళ్ళిపోయారా?'

'ఒక విధంగా నాభార్యకు నేను చాలా ఋణపడి వున్నాను. ఈనాటి నాస్థితికి ఆమే ఆమె కుటుంబం ఎంతో దోహదం చేశారు. నేను ఆనర్సు పాసయినప్పుడు, నాక్లాసు మేటయిన ఆమె నన్ను ప్రేమించి వివాహమాడింది తరువాత నా ఐ. ఏ యస్. సెలక్షనుకు చాలావరకూ ఆమె తండ్రే కారణం. అందువలన నేను నా భార్యనేమీ అనలేను నాన్న అర్థ్రగహించి తనే తప్పుకోవడానికి అంగీకరించాడు. ఆయన దేశయాత్రలు చేసివస్తానని వెళ్ళిపోయి ఆరు నెలలయింది. కాని నాభార్య ఆయనయెడల ద్వేషం వహించింది, కాని సహనం చూపించలేదు. ఆమెలోని కక్షమూలంగానే నాకు నాన్నను బ్రతికుండగా చూసే అవకాశం పోయింది.'

'అంటే?'

'నాన్నదగ్గరనుంచి వచ్చిన వుత్తరాలూ టెలిగ్రాములూ అన్నీ నాకందకుండా దాచేసి చించేసింది. ఆఖరి టెలిగ్రాము మాత్రం ప్యూను గంగయ్య, ఆవిడకు తెలియకుండా నాకే తీసుకువచ్చి ఇచ్చాడు. అందుకే, సకాలానికి రాలేక ఇప్పటికి వచ్చాను' అన్నాడు.

అది విన్న నాకొక కనువిప్పయినట్లయింది. అంతవరకూ నేనూ నా తల్లిదండ్రుల చేతులలో కీలుబొమ్మలా పెరిగానని, అందువలన నాజీవితాన్ని పరిదిద్దుకోలేక పోయాననీ విచారిస్తూండేవాణ్ణి. తన జీవితాన్ని స్వేచ్ఛగా మలచుకున్న సోమనాథాన్నిచూసి, అతని అదృష్టానికి ఈర్ష్య చెందేవాణ్ణి కాని అనుకోకుండా తటస్థించిన ఈ సంఘటనవలన, నేనూ సోమనాథమూకూడా విధిచేతిలోని కీలుబొమ్మల మనే సత్యం గ్రహించాను.

మళ్ళీ సోమనాథం అన్నాడు 'ఆరోజు నిన్ను నిర్లక్ష్యంగా పొమ్మని అవమానించాను. దానికి ఎంతమాత్రం నొచ్చుకోక నన్నింకా స్నేహితుడిగానే గౌరవిస్తున్నావు. నువ్వు జీవితంలో పైకి రాలేక పోవడానికి నీలో తగినంత స్వార్థం లేకపోవడమే కారణం. కానీ అందుకు విచారించవద్దు. మనిషిలో హృదయౌన్నత్యమే అన్ని పదవులకన్నా విలువైనది. చిన్నతనంలో డబ్బుకు పేదవాణ్ణై నీ ఆశ్రయంలో బ్రతికాను. ఇప్పుడు సహృదయతలో పేదవాడినై నీముందు నిలబడుతున్నాను. అందుకే నా రాక్షసత్వాన్ని క్షమించమని అడుగుతున్నాను. నువ్వు క్షమించకపోతే నాన్న ఆత్మకు శాంతి వుండదు' అని కన్నీరు కార్చాడు.

అతనిమాటలు వింటూంటే అంతవరకూ వ్యర్థం అనుకుంటున్న నా జీవితానికి కొత్త అర్థం స్ఫురించింది. అంతవరకూ కలెక్టరుగా కన్పించిన సోమనాథంలో, చిరుగు నిక్కర్ల చిన్ననాటి స్నేహితుడు కన్పించాడు. ఎంతైనా మనిషి, మనిషే ననిపించింది. ఎన్నోవేషాలూ, ఎన్నో పైపూతలూ, ఎన్నో నటనలూ తెచ్చిపెట్టుకున్నప్పటికి వాటన్నిటి వెనకాలా దాగున్న మానవత్వం బయటపడే సమయం వస్తుంది. అతని నిజస్వరూపం తెలుస్తుంది. తన నిజస్వరూపం చూపించే అద్దమే ఎదుటివాడిలోని మానవత్వం. ఎదుటివ్యక్తి ఒక మంచిపని చేస్తే మన మనసు ఆ మంచిపనిని చేయించిన మనస్తత్వం అద్దంగా చేసుకుని తన ప్రతిబింబం చూడాలని ఆశిస్తుంది. సోమనాథనికి, నేను చేసిన పనితో తన నిజస్వరూపం చూసుకునే అవకాశం కలిగింది.

'ఛ ఛ! మనలో మనకి క్షమాపణలేమిటి నీమీద నాకెప్పుడూ కోపం లేదు' అని అతని కళ్ళు తుడిచి కారెక్కించి పంపించేశాను నేను మామయ్య ఇంటివైపు సాగిపోయాను.